## వికారాబాద్ రైల్వే స్టేషన్ రూ.24.35 కోట్లతో అభివృద్ధి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** వికారా బాద్ రైల్వే స్టేషన్ 24.35 కోట్లతో అభివృద్ధి చెందనుంది. కేంద్ర ప్రభుత్వం పథకం అమృత్ భారత స్టషన్ స్కీం కింద వికారాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీలను వర్చువల్‌గా ప్రారంభించారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి రూ.24.35 కోట్ల రూపా యలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరైన నిధులతో రైల్వే స్టేషన్‌ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతారు. ప్రయాణీకులకు మౌలిక విశ్రాంతి తీసుకోవడా నికి ఎసి గది నిర్మాంచనున్నారు.ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ,ప్లాట్ పామ్,టాయిలెట్స్ నిర్మాణాలు,దివ్యాంగులకు అనుకూ లమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది.రైల్వే స్టేషన్‌లో అధునాతన పబ్లిక్ అనౌన్స్‌మెంట్ విధానం,ఎల్ఈడి డిస్ప్లేతో స్టేషన్ పేరు కలిగిన బోర్డులు ,వినియోగదారులకు అనుకూల మైన సూచికల ఏర్పాటు వంటి అదనపు సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. వర్చువల్ ప్రారంభోత్స కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాద య్య, బిసి కమిషనర్ సభ్యులు శుభప్రద్ పటేల్ పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
### మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట,పాతకొడంగల్‌తో పాటు పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్‌లు,ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.అందులో ప్రధానంగా వార్డుల్లో సీసీ రోడ్లు,మురుగుకాల్వల నిర్మాణం,త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్తున్నట్లు మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, రమేష్,కోఅప్షన్ సభ్యులు మునీర్,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్ గుప్త,మురారి వశిష్టి తదితరులున్నారు.



ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.ఈ నెల 26 నుండి 29 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు చేసుకోండి.ఆర్థిక లాభాలను ఆర్జించండి,సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్‌ను బ్యాంకు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులో అవగాహన కల్పించాలన్నారు. 28,29 తేదిల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతందని ఆయన పేర్కొన్నారు.ఈనెల 29న తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే అవగాహన కార్యక్రమంలో వ్యాసరచన,నినాదాలు,పోస్టర్ మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు,వివిధ బ్యాంకుల మేనేజర్లు శ్రావణి,గంగాధర్,శృతి,మమత సర్పరాజు ఖా,హాఫీజ్,నవాజ్ ఖాన్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు జిల్లాలో పటిష్టమైన బందోబస్తు
### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో పటిష్ట బం దోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ కోటిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని కావున ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రాల దగ్గర గుమికూడవద్దని ఎవరైనా పరీక్ష కేంద్రాల దగ్గర చట్ట వ్యతిరేఖ కార్యక్ర మాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతందని పరీక్ష కేంద్రాల చుట్టు పక్కలలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలు,పరీక్షల సమయంలో మూసి వేయాలన్నారు.వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో 9 మొత్తం జిల్లాలో 29 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి.జిల్లా ప్రజలు ఈ విషయంపైన దృష్టి సారించి పోలీసు అధికారులకు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి
### -అధికారులు సమన్వయంతో పని చేయాలి
### -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సూచన



జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం సూచనలు చేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

**చేవెళ్ళ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

ఈ నెల 27వ తేదిన చేవెళ్లలో నిర్వహించే సిఎం రెవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సూచించారు. జిల్లాలోని అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. సిఎ రెవంత్‌రెడ్డి చేవెళ్ల పర్యటన సందర్భంగా సోమవారం ఫరా ఇంజనీరింగ్ కళాశాలలోని జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెలిఫ్యాడ్,స్టేజి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ సిఎం రెవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు హెలిప్యాడ్ నుండి నేరుగా ఫారా ఇంజనీరింగ్ కళాశాలకు చెరుకుంటారన్నారు. ఆరు గ్యారంటీల అమలులో బాగంగా 200 యూనిట్స్ వరకు ఉచింత కరెంట్, 500 రూపాయాలకు గ్యాస్ సిలిండర్ ప్రారంబీస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం బాద్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ఎక్కడ చిన్న పోరపాటు జరుగకుండా ఎన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అర్‌అండ్‌బి అధికారులు స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అర్డిఓ సాయిరాం, జడ్పీ సిఇఓ క్రిష్ణారెడ్డి, డిప్యూటి సిఇఓ రంగారావు, తహసీల్దార్‌లు క్రిష్ణా,గౌతంకుమార్ తదితరులు పాల్గోన్నారు.

## చౌదరిగూడలో తైబజార్ వేలం..రూ.1.32 లక్షలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం తైబజార్ బహిరంగ వేలంపాట నిర్వహించారు. మేడ్చల్ డిల్‌పీఓ సాంబిరెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిఓ బి.నందకిషోర్‌ల సమక్షంలో సంవత్సరం పాటు వారంతపు సంత హక్కుల కోసం వేలం వేయగా పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన కేశపావుల వినోద్‌కుమార్ అత్యధికంగా పాడి రూ.1,32,000లకు వేలంలో తైబజార్‌ను దక్కించుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో డిఎల్‌పిఓ సాంబిరెడ్డిని ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు.ఎంపిటిసి నిరుడి రామారావు, గ్రామకార్యదర్శి శశికుమార్, మాజీ ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, పసులాది నర్సింగ్‌రావ, నాయకులు కట్ట అంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో ఫిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి

### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 173 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ మల్లేశం,జిల్లా సర్వే ల్యాండ్ అధికారి రామ్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. వీటిలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ,ఆసరా పెన్షన్,పంచాయతీ రాజ్,డిస్టిక్ వెల్ఫేర్ మెడికల్ డిపార్ట్‌మెంట్ ,డిస్టిక్ అగ్రికల్చర్ ,చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, ఈఈఈ పిఆర్,ఇంజనీరింగ్,శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పెండింగ్‌లో ఉంచరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, 26 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి అధికా రులకు సూచిం చారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందరింలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమ స్యల ను జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి విన్న పిస్తూ అర్జీ లు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్ట కుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్క రించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కా రం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతు లను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేయా లని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల వివరా లను నమోదుకై రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించిన కలెక్టరేట్ రెవెన్యూ సి,డి,సెక్షన్స్ సూపరిండెంట్‌లు గీత, భూపాల్‌ల దృశ్యం

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగ 120ధరఖాస్తులు అందినట్లు కలెక్టరేట్ రెవెన్యూ సి,డి, సెక్షన్స్ సూపరిండెంట్లు గీత, భూపాల్‌లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు 120 వరకు అందినట్లు సంబంధిత శాఖల అధికారులు వెంటనే వాటిని పరిశీలించి పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు చెల్లించాలి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద గ్రామపంచాయతీ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు,హెల్పర్లు ధర్నా చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ వర్కర్లకు నెలల తరబడిగా వేతనాలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు,తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో గ్రామపంచాయతీ వర్కర్స్, అదే విధంగ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కూడ పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న వర్కర్స్‌కు సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలు గ్రామపంచాయతీల్లో 4నెలల నుంచి దాదాపు 8నెలల వరకు కూడ సకాలంలో వేతనాలు అందక ఆర్థిక పరంగ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కీసర, ఘట్‌కేసర్ మండలాల్లోని గ్రామపంచాయతీల్లో వర్కర్లకు వేతనాలు సకాలంలో అందటం లేదన్నారు. వేతనాలు అందక కుటుంబాల పరిస్థితి దయనీయంగ మారిందన్నారు. నిత్యావసర సరుకులు కొనుగోలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడినా గ్రామపంచాయతీ వర్కర్స్‌కు వేతనాలు చెల్లించటం లేదన్నారు. ఎన్నికల ముందు స్పందించిన హామీ ఇచ్చిన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామపంచాయతీల వర్కర్స్‌కు వేతనాలు పెండింగ్‌లో ఉన్న వాటిని అందించాలని, ఇక సకాలంలో వేతనాలు చెల్లించటానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగ అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల సమస్యలు కూడ పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఉన్నికృష్ణన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి కేంద్రాల్లోనూ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ తరువాత గ్రామపంచాయతీ వర్కర్స్‌కు వేతనాలు అందించటానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ డిఆర్‌ఓ హరిప్రియకు వినతిపత్రాన్ని ఆ నాయకులు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారితో పాటు జిల్లా అధ్యక్షులు సుదాకర్, కృష్ణ, శ్రీనివాస్, సుగుణ, రవి, నర్సింహ్మ, శ్రీకాంత్‌లతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఇ.పట్నం వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం..?

- సొంత పార్టీ కౌన్సిలర్లతో పాటు, కాంగ్రెస్ కౌన్సిర్లు చర్చలు..!
- వారం రోజుల్లో కలెక్టర్‌కు అందజేయనున్న అవిశ్వాస తీర్మాణం..!
- వైస్ చైర్మన్ యాదగిరిపై అవిశ్వాసానికి సిద్ధమైన కౌన్సిలర్లు..?

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోంతపార్టీ కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వసం తీర్మాణం కోసం రంగం చేసుకుంటున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సన్నిహితుడైన వైస్ చైర్మన్ అకుల యాదగిరిపై అవిశ్వాసం పెట్టడానికి చర్చలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం, ఇటీవల బిఆర్ఎస్ కౌన్సిలర్లు చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై అవిశ్వాసం పెట్టి విఫలమైన విషయం తెలిసిందే. ఇది మరువకముందే వౌస్ చైర్మన్ అకుల యాదగిరిపై చైర్‌పర్సన్ వర్గంతో పాటు పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్ధతు తెలుపుతున్నరని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు.

### అవిశ్వాసం నెగ్గాలంటే...

అవిశ్వాసం నెగ్గాలంటే కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు సహకారం అవసరం ఉంటుంది. కౌన్సిల్‌లో మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అవిశ్వాస తీర్మాణం ప్రవేశ పెట్టాలంటే 2/3 సభ్యులు అంటే 16 మంది సభ్యులు మద్ధతు అవసరం. కాగా తొమ్మిది మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు,ఇద్దరు బిజెపి,13 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్నారు. వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ఇంకా ఏడుగురు సభ్యులు మద్ధతు అవసరముండగా వారికి బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్ధతు తెలుతున్నట్లు అందుకు ఓ రహాస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నాట్లు సమాచారం. బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలా చేరితే వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే అవకాశం లేకపోలేదు.

## అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
### జిల్లా కలెక్టర్ కె.శశాంక



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, 26 ప్రభాతవార్త :** అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమంలో జిల్లా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చేవెళ్ల పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టర్ కె.శశాంక ఫరా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు హెలిక్యాప్టర్‌లో చేవెళ్ల పట్టణానికి చేరుకుని హెలిప్యాడ్ నుంచి నేరుగా ఫరా ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకుని, ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ ప్రారంభించే కార్యక్రమాలను పూర్తి చేసుకుని తిరిగి వెళ్ళే దాకా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వాళ్లు సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. అవసరమైతే సోమవారం రాత్రి వరకు స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని డీఆర్‌డిఏ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కలెక్టర్ కె.శశాంక హెలిప్యాడ్, స్టేజీ ఏర్పాట్లు, పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, జడ్పి సీఈవో కృష్ణరెడ్డి, డిప్యూటి సీఈవో రంగరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను చాటేందుకు పోటీలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాంప్లెక్సా ్థయి ఎఫ్ఎల్ఎన్ పోటీలు నిర్వహించారు. కాంప్లెక్ అనుబంధ 10 పాఠశాలల నుంచి 80 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ధారాళంగా పఠనం చేయడం, పద్యపఠనం, రైమ్, వ్యాసరచన, చిత్రలేఖనం, జికె క్విజ్ అంశాలపై పోటీలు జరిపారు. ఎంఈఓ జి.శశిధర్ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం, ప్రతిభ అన్వేషణకై పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అంద జేశారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, జిల్లా అకాడమిక్ అధికారి రవీందర్‌రాజు, ఉపాధ్యాయులు డి.మదన్‌మోహన్, రాంనాథ్‌రెడ్డి, అంజనేయులునాయక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎంఈఓ శశిధర్, హెచ్ఎం పాపిరెడ్డి

## పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : భీంభరత్

**చేవెళ్ళ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

కాంగ్రేస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల నియోజక కాంగ్రేస్ నియోజకవర్గం ఇంచార్జి భీంభరత్ సూచించారు.సోమవారం మల్కాపూర్ గ్రామం లో బిఆర్ఎస్‌కు చేందిన సుమారు 200 మంది నాయకులు,కార్యకర్తలు కాంగ్రేస్‌లో చేరారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజక కాంగ్రేస్ నియోజకవర్గం ఇంచార్జి భీంభరత్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగౌతుందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చూసి బిఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు ఇబ్బందులు రాకుండా చూసుకుంటామన్నారు.జిల్లాలో తిరుగులేని శక్తిగా కాంగ్రేస్ పార్టీ ఎదుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింపుల సత్యనారాయణరెడ్డి ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, బక్కరెడ్డి యాదిరెడ్డి, శివరాజు, చాకలి వెంకటేష్,మాజీ సర్పంచ్ యాదయ్య, అశోక్‌గౌడ్, బైండ్ల శంకరయ్య,బక్కరెడ్డి మల్లారెడ్డి, బక్కరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,సయ్యద్ ఉమర్, చామంతి జంగయ్య, కె.యాదగిరి గౌడ్, రవీందర్‌రెడ్డి,శ్రీశైలం, మల్లేష్, మల్లేష్‌గౌడ్, మహేందర్‌గౌడ్, ఎన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న భీంభరత్

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొత్తూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని చేగూర్ రోడ్డు వద్ద జాతీయ రహదారి 44 వద్ద ఆదివారం రాత్రి జరిగింది. కొత్తూర్ ఎస్సై జి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.... బీహార్ రాష్ట్రానికి చెందిన జీతాలాల్ రామ్(35) ఇండియన్ గ్యాస్‌లో ఆటో లేబర్‌గా పనిచేస్తున్నాడు. అయితే చేగూర్ ఎక్స్ రోడ్డు దాటుతుండగా బెంగళూర్ వైపు వెళ్లే గుర్తుతెలియని వాహన ం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జీతాలాల్‌రామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని మామ జగన్‌దేవ్ రామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జి.శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన గంగా భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు



చీర్యాల ఆలయంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు స్వామివారి చిత్ర పటాన్ని అందజేస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

**కీసర,ఫిబ్రవరి26,ప్రభాతవార్తః** శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయంలో గంగా భ్రమరాంబికా సమేత ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి,ఉదయం 9.15 నిమిషాలకు మంగళవాయిద్యం,గణపతి పూజ,గోపూజ,పుణ్యాహవచనం పంచగవ్యం, యంత్ర మార్జనలు,యాగశాల ప్రవేశం,త్రిశూల పూజ,సాయంత్రం మృత్స ంగవ్యం,అంకురార్పణ,అగ్నిమధనం,అగ్ని ప్రతిష్ట,ధ్వజారోహణ, నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్‌లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.భక్తులకు మధ్యాహ్నం,రాత్రి అన్నదానం నిర్వహించారు.

## స్వామి వారి సేవలో ప్రముఖులు

శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి దేవస్దానంలో శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామివారి ప్రతిష్ట మహోత్సవాలకు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.మొదటి రోజు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవాల్లో తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్,తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, మేడ్చల్ జిల్లా టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌లు స్వామి వారిని దర్శించుకున్నారు.వీరికి ఆలయ చైర్మన్ మల్లారుపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త మల్లారపు శ్రీ హరిగౌడ్‌లు వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి దర్శనానంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్ద ప్రసాదాలు స్వామివారి చిత్ర పటాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్,నాగారం కౌన్సిలర్ పంగ హరిబాబు,నాయకులు శివలింగాల శ్రీనివాస్,రామిడి శ్రీనివాస్‌రెడ్డి,బక్కని నర్సింగ్ రావు, రవి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులను అభివృద్ధి చేయడమే లక్ష్యం



సీసీ రోడ్డు,భూగర్బ మురికి కాలువ పనులకు శంకుస్దాపన చేస్తున్న కౌన్సిలర్లు ముప్పు శ్రీలత రామారావు,మోర మౌనిక నరహరిరెడ్డి

**కీసర,ఫిబ్రవరి26,ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని వార్డులలోని కాలనీలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని 10,17వ వార్డుల కౌన్సిలర్లు ముప్పు శ్రీలత రామారావు,మోర మౌనిక నరహరిరెడ్డిలు అన్నారు.సోమవారం 10 వార్డులో మున్సిపల్ నిధులు 20 లక్షలతో సిద్దార్ధనగర్ కాలనీ ఫేస్ 2లో,వెంకటరమణ కాలనీ ఫేస్ 2లో సీసీ రోడ్డు పనులకు శంకుస్దాపన చేశారు.17 వార్డులో మున్సిపల్ నిధులు 20 లక్షలతో సీసీ రోడ్డు పనులు,భూగర్బ మురికి కాలువ పనులకు కౌన్సిలర్లు శంకుస్దాపనలు చేశారు.ఈ సందర్బంగా కౌన్సిలర్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఇప్పటికే లక్షల నిధులతో వార్డులలోని కాలనీలలో ప్రజలకు మౌళిక వసుతులు కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య,డిఈఈ చిరంజీవులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపల్ తై బజార్ వేలం 4 లక్షలు



దమ్మాయిగూడ మున్సిపల్ వేలం పాట సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య

**కీసర,ఫిబ్రవరి26,ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపల్ తై బజార్ వేలం 2024-25వ సంవత్సరంకు గాను మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య ఆద్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.తై బజార్ వేలం పాటను అయిషా ట్రేడర్స్ వాళ్ల 4 లక్షల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.గత సంవత్సరం 3 లక్షల 50 వేల రూపాయలకు కేటాయించగా ఈ సంవత్సరం సుమారు 1.5 లక్షలు అత్యధికంగా పాడి దక్కించుకున్నారు.2024=25వ సంవత్సరంకు గాను చికెన్,మటన్ షాపులలో వ్యర్దాలను సేకరించి వేలం పాటను పాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,డిఈఈ చిరంజీవులు,మేనేజర్ వెంకటేశం,శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు,కౌన్సిలర్లు రామారం శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయొద్దు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్**

**కొంత మంది నాయకుల కోసం అభివృద్ధి పనులు ఆపితే ఎలా...**

**కేంద్రం షాద్‌నగర్ రైల్వేస్టేషన్ ఆదునీకరణకు రూ.9.59కోట్లు కేటాయించడం అభినందనీయం**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** గ్రామ సర్పంచి నుంచి దేశ ప్రధాని వరకు ఎవరైనా ప్రజల సౌకర్యాం, ప్రజాశ్రేయస్సు కోసం పనిచేయాలని కాని కేవలం కొంత మంది నాయకుల కోసం అభివృద్ధి పనులను నిలిపివేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సమంజసం కాదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం నూతనంగా 550 రైల్వే స్టేషన్లను, 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌లు, వందేభారత్ రైళ్ల ప్రారంభత్సోతవంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్రమోడి వర్చువల్‌గా ప్రారంభించి అమృత్ భారత్‌గా దేశానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా 9.59 కోట్ల చేపట్టడంతో షాద్‌నగర్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ సహితం చేపట్టడంతో స్థానిక రైల్వే అధికారులు సోమవారం రైల్వేస్టేషన్ వద్ద వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీజేపీ జిల్లా ఇంఛార్జీ బొక్క నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు బాబయ్య, వెంకటేశ్వర్‌గుప్త, తొలిదశ ఉద్యమకారుడు నాగిళ్ల గోపాల్‌గుప్త, రైల్వే అధికారులు తదితరులు హాజరయ్యారు. 12.20 నిమిషాలకు దేశ ప్రధాని నరేంద్రమోడి వర్చువల్‌గా రైల్వే స్టేషన్లను రోడ్డు ఓవర్ బ్రిడ్జ్‌లను, వందేభారత్ రైళ్లను ప్రారంభించి దేశానికి అంకితం చేసి తన ప్రసంగం ద్వారా వివరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... రైల్వే స్టేషన్ల ఆధునీకరణలో భాగంగా రూ.9.59 కోట్ల నిధులతో షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్ర రైల్వేస్టేషను ఆధునీకరణకు సహకరించిన దేశ ప్రధాని నరేంద్రమోడీకి షాద్‌నగర్ ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయి వరకు ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. అయితే స్థానికంగా రైల్వే అభివృద్ధి పనుల్లో భాగంగా చేపడుతున్న కొన్ని పనుల్లో ప్రజాభిప్రాయం మేరకు కాకుండా కేవలం కొంత మంది రాజకీయ నాయకుల కోసం పనిచేయడం సబబు కాదని ఆయన హితవు పలికారు. ముఖ్యంగా చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి విషయంలో మొదటి నమూనాను ఏమార్చి అప్పటి పాలకులు స్థానిక నాయకులకు ప్రయోజనం చేకూరే విధంగా డిజైన్లలో మార్పులు చేశారని దీనిని ప్రజలు క్షేమించరని ఈ విషయమై రైల్వే అధికారులతో చర్చించిస్తానని ఆయన అన్నారు. స్వార్ధ ప్రజాప్రతినిధులు, నాయకుల మాటలు నమ్మితే నిర్మించే నిర్మాణాల వల్ల ప్రజలకు ప్రయోజనం లేకుండా పోతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రతన్‌కాలనీలోని కొంత మందికి తమ ఇండ్లకు వెళ్లేందుకు రహదారి సమస్య ఉందని ఈ సమస్యను పరిష్కారించి వారికి కొంత వెసులుబాటు కల్పించాలని ఆయన ఆయన రైల్వే అధికారులను కోరారు.

### పిలిచి అవమానిస్తారా...?

దేశ ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తున్న అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వే సిబ్బంది వ్యవహరించిన తీరుపై స్థానిక నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వేదికపైకి కేవలం ఎమ్మెల్యే, మున్సిపాల్ ఛైర్మన్లను మాత్రం ఆహ్వానించి మిగత ప్రజాప్రతినిధులను, నాయకులను, రైల్వే బోర్డు సభ్యులను విస్మరించడంతో వారు సిబ్బంది పై మండిపడ్డారు. కార్యక్రమం ముగింపు సమయంలో తొలిదశ ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్త, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు అందెబాబయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్‌గుప్త, రైల్వే బోర్డు సలహా మండలి సభ్యులు కె.చంద్రశేఖర్, దిడ్డి గోపాల్ తదితరులు రైల్వే అధికారులతో వాగ్వివాదం చేశారు. కేవలం ఇద్దరిని మాత్రమే వేదికపైకి ఆహ్వానించి మిగతవారిని విస్మరించడం ఏమిటని పిలిచి అవమానిస్తారా అంటూ వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే సాక్షిగా వారు రైల్వే అధికారులను ప్రశ్నించారు. రైల్వే అధికారులు సభ ముగింపు సందర్భంగా మాట్లాడుతున్న సమయంలో సీనియర్ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్త మైకులను ఆఫ్ చేసి తన నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, యువ నాయకుడు అందెమోహాన్, ఖదీర్, బీజేపీ నాయకులు చెట్ల వెంకటేష్, వివిధ పాఠశాలల విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, రైల్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలి

**షాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవాణ్యా అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సదుపాయాల కల్పన కోసం హన్మంత్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రశూల్‌రెడ్డి ప్రింటర్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలన్నారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి పాఠశాలకు ఆర్థిక సహాయం చేసిన హన్మంత్‌రెడ్డి ట్రస్ట్ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేందర్, వెంకటేశ్వర్లు, రబియా, ట్రస్ట్ సభ్యులు శివకుమార్, సత్యనారాయణరెడ్డి, ఆస్మత్‌పాష, రామస్వామి తదితరులు ఉన్నారు.

## ఎన్ఎన్ఆర్‌లో టెక్, ఫార్మా సంప్రతి పోస్టర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నరి ్సంహ్మారెడ్డి కళాశాలలో సోమవారం టెక్, ఫార్మా సంప్రతి 2024 పోస్టర్‌ను ఆవిష ్కరించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వైఎస్‌చైర్మన్ నల్ల ప్రశాం త్‌రెడ్డి, డైరక్టర్ డాక్టర్ సివి.క్రిష్ణారెడ్డిల చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. మార్చి 21, 22, 23 తేదీలలో టెక్, ఫార్మా సంప్రతి 2024 కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ఫార్మా క్విజ్, వివిధ రకాల పోటీలను నిర్వహిస్తామని, విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, టీపీఓ పాల్గొన్నారు.

## హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి వయా చేవెళ్ల మిదుగా వేళ్లేవాహనాల మళ్లింపు

**చేవెళ్ళ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** ఈ నెల 27వ తేదిన చేవెళ్లలో సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సమావేశం సందర్బంగా హైదరాబాద్- బీజాపూర్ వయా చేవెళ్ల మీదుగా వెళ్లే వాహనాలను మళ్లీస్తున్నట్టు సైబారా బాద్ ట్రాఫిక్ డిసిపి జోయెల్ డేవిస్ తెలిపారు. ముంబాయి-బేంగళూరు వయా చేవెళ్ల మీదుగా వెళ్లే వాహనాలను కూడ దారి మళ్లీస్తున్నట్లు తెలిపారు. వాహనాదారులు ట్రాఫిక్ అంక్షలను గమనించి పోలీసులకు సహకారించాలన్నారు.చేవెళ్లలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాలలో సిఎం రెవెంత్‌రెడ్డి బహిరంగ సభలో ప్రసింగించనున్నారని, ప్రజల సౌకర్యార్ధం వాహనాలను మళ్లీస్తున్నామన్నారు. వికారాబాద్ వెళ్లె వాహనాలను హిమాయత్‌నగర్ ఎక్స్‌రోడ్డు ప్రగతిరిసార్ట్స్ ఎన్కెపల్లి, అలూర్ ఎక్స్‌రోడ్డు మిదుగా వికాబారాబాద్ వైపు వాహనాలను మళ్లీస్తున్నామని తెలిపారు. అలాగే వికారాబాద్ నుండి హైదరాబాద్ వెపు వెళ్లె వాహనాలను అలూర్ ఎక్స్ రోడ్డు, అలూరు, ఎన్కెపల్లి, ప్రగతి రిసార్ట్స్, హిమాయత్‌నగర్ ఎక్స్ రోడ్డు నుండి హైదరాబాద్‌కు చెరుకోవచ్చున్నారు. షాబాద్ నుండి వికారాబాద్ వైపు వచ్చు వాహనాలను పామెన ఎక్స్ రోడ్డు నుండి పామెన, బస్తేపూర్, మిర్జాగూడ వద్దకు గల రోడ్డులోకి మళ్లీంచామన్నారు.శంకర్‌పల్లి నుంచి చేవెళ్ల వెపు వచ్చే వాహనాలను ఎన్కెపల్లి ఎక్స్ రోడ్డు వద్ద అలూరు గేట్‌కు మళ్లీస్తున్నామన్నారు. హిమాయత్‌నగర్ నుండి చేవెళ్ల వైపు వచ్చే వాహనాలను ముడిమ్యాల గేట్, రావులపల్లి, మల్కాపూర్, చేవెళ్ల, వికారాబాద్ రోడ్డుకు మళ్లీస్తున్నామన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని సైబారాబాద్ ట్రాఫిక్ డిసిపి జోయెల్ డేవిస్ కోరారు.

## శామీర్‌పేట పెద్ద చెరువులో పడి మృతి చెందిన వ్యక్తి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

శామీర్‌పేట పెద్ద చెరువులో చేపలు పట్టటానికి వెళ్లిన ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ విషయం ఆలస్యంగ వెలుగులోకి వచ్చింది. సోమవారం శామీర్‌పేట పోలీసులు కథనం ప్రకారం మేడ్చల్ మండలంలోని రాజబొల్లారంకు చెందిన సంపత్‌కుమార్ (26) అతని స్నేహితులు నవీన్, బ్రహ్మ ముగ్గురు స్నేహితులు కలిసి ఈ నెల 25న ఉదయం 8గంటల సమయంలో శామీర్‌పేట పెద్ద చెరువులో చేపలు పట్టటానికి వెళ్లగ సాయంత్రం సమయంలో ప్రమాదవశాత్తు చెరువులో సంపత్‌కుమార్ నీటమునిగి చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయంపై మృతుడు సంపత్‌కుమార్ భార్య ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డికి పితృవియోగం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డికి పితృవియోగం కలిగింది. గోపాల్‌రెడ్డి తండ్రి బద్దం యాదిరెడ్డి అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి యాదిరెడ్డి పార్థివ దేహంపై పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. మేడ్చల్ జడీ ్పచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, డీసీసీ అధ్యక్షులు-కాంగ్రెస్ జడ్పీఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి గట్టగల్ల రవి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఎబ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, వేముల సంజీవగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ ఉపసర ్పంచులు సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలకు హెచ్‌బిఎల్ సంస్థ చేయూత ప్రశంసనీయం

**ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసి**



అంగన్‌వాడి కేంద్రాల పిల్లల కోసం నేలచాపలు, వస్తువులు పంపిణీ చేసిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిటిసి డి.సాయిబాబు,హెచ్‌బిఎల్ మేనేజర్ శ్రీకాంత్, పి.విజయలక్ష్మి, ఎంపిడిఓ మమతబాయి,తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా హెచ్‌బిఎల్ సంస్థ వారు ముందుకు రావటం ప్రశంసనీయమని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, శామీర్‌పేట ఎంపిటిసి డి.సాయిబాబ లు పేర్కొన్నారు. సోమవారం శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలకు హెచ్‌బిఎల్ సంస్థ వారు దత్తత తీసుకుని ఫౌష్టికాహారాన్ని, చిన్నారులకు రెండు జతల యూనిఫామ్స్, పలకలు, పాలు, అరటిపండ్లును పంపిణీ అందజేశారు. పిల్లలు పాలు త్రాగేందుకు కప్పులను, అదే విధంగ నేలచాపలు, మరి కొన్ని వస్తువులు కూడ వారు అందజేశారు. హెచ్‌బిఎల్ సంస్థ వారు అంగన్‌వాడి కేంద్రాలను దత్తత తీసుకుని వారికి ఫౌష్టికాహారంను, పలు వస్తువులను అందజేస్తూ చేయూత నిస్తున్నారు. అంగన్‌వాడి కేంద్రాల పిల్లలు ఆరోగ్యంగ ఉండటానికి పుష్టికరమైన ఆహారాన్ని అందించటానికి కృషి చేయటం అభినందనీయమని, అంగన్‌వాడి కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తామని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిటిసి సభ్యులు డి.సాయిబాబులు పేర్కొన్నారు. హెచ్‌బిఎల్ మేనేజర్ శ్రీకాంత్, సంస్థ ప్రతినిధులు పి.విజయలక్ష్మి, సిఎస్ఆర్ అసోసియేటర్ కూడ పాల్గొని అంగన్‌వాడి కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు, ఫౌష్టికాహారం అందించటం కోసం హెచ్‌బిఎల్ చేయూత నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మమతాబాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడి సూపర్వైజర్ పద్మ, అంగన్‌వాడి టీచర్లు, తల్లులు, పిల్లలు, హెచ్‌బిఎల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో జరిగిన శ్రీచిత్తారమ్మ జాతర



అలియాబాద్‌లో శ్రీచిత్తారమ్మ జాతరలో పాల్గొన్న శామీర్‌పేట మండల రైతు బంధు సమితి కన్వీనర్ కె.కృష్ణారెడ్డి, గ్రామ ఎంపిటిసి ఎస్.శ్రీనివాస్‌యాదవ్, పలువురు నాయకులు, భక్తులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

అలియాబాద్ గ్రామంలో సోమవారం శ్రీచిత్తారమ్మ జాతర ఘనంగ జరిగింది. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో శ్రీచిత్తారమ్మ జాతర జరిగింది. ఈ జాతర సందర్భంగ శామీర్‌పేట మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, అలియాబాద్ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఎస్.శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపిటిసి మంజులమాదవరెడ్డి, నాయకులు బండి రాంరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఈశ్వర్, కుమార్, నర్సింలు, నాగరాజు, సంఘం సభ్యులు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరితో పాటు గ్రామానికి చెందిన ప్రజలు, భక్తులు శ్రీచిత్తారమ్మ ఆలయంకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

**కంది, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు సోమవారం ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా కీర్తన, కలెక్టర్‌గా హరిరాం, డిఈఓగా సాయి చరణ్‌రెడ్డి, డిప్యూటీ డిఈఓగా శృతి, ఎంఈఓగా ధనుష్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వహించి తమతో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సిహెచ్ వెంకట రాజయ్య ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగన్ మోహన్‌రెడ్డి, స్వప్న, లక్ష్మయ్య, సోమశేఖర్, రాజు, సంజీవులు, మీనాక్షి, నిర్మల, నర్సింలు, ధన్‌రాజ్, రాములు, శోభ పాల్గొన్నారు.



నిరుపేదలకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఐవీఎఫ్ ప్రతినిధులు

## సేవకు మారుపేరుగా వైశ్య ఫెడరేషన్

**ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా**

**అట్టహాసంగా ఐవీఎఫ్ జిల్లా కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం**

**తాండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** సేవకు మారుపేరుగా వైశ్య ఫెడరేషన్ నిలుస్తుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఐవీఎఫ్ తాండూరు పట్టణ, వికారాబాద్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప్పల ఫౌండేషన్ ఆద్వర్యంలో ఐవీఎఫ్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా తాండూరు పట్టణంలోని రెండు నిరుపేద కుటుంబాలకు పుస్తెమెట్టలు, బట్టలు అందించారు. అదేవిదంగా బాస్పల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళలకు వేముల సురేందర్ సహకారంతో రెండు కుట్టు మిషన్‌లను, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్‌కుమార్ సహకారంతో గాజీపూర్ గ్రామంలోని హై స్కూల్‌కు సీలింగ్ ఫ్యాన్స్‌ను అందజేశారు. అదేవిదంగా నిరుపేద వైశ్యులు అనారోగ్యంతో బాధపడుతుంటే వారందరికీ ఉచితంగా మందులు అందిస్తామని నూతన కార్యవర్గ సభ్యులులు తెలిపారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. సమాజంలో సేవకు మారుపేరుగా వైశ్య ఫెడరేషన్ నిలుస్తుందని అన్నారు. వైశ్యులకు ఎవరైనా నిరుపేదలు సహాయం కోరినా ఎల్లవేళల ముందుండాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులుగా రొంపల్లి సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మోముల రాజ్‌కుమార్, దోమ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కల్వ శేషాద్రి, ఉప కార్యదర్శి మోముల హరీష్‌కుమార్, కోశాధికారి ఆగిరు మహేష్‌కుమార్, తాండూరు పట్టణ అధ్యక్షులు కల్వ జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా పోల వంశీ, ప్రధాన కార్యదర్శిగా గుడుపల్లి ప్రణయ్ చంద్ర, ఉప కార్యదర్శిగా మంకాల రాఘురాం, కోశాధికారిగా కల్వ సాయితేజతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, అడ్వయిజర్ కటకం శ్రీను, యూత్ అధ్యక్షులు కట్టరవి, కోశాధికారి కొల్పూరి నరేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, జనగామ అధ్యక్షులు బిజ్జుల నవీన్, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళా విభాగ్ కార్యదర్శి మంజుల, రాష్ట్ర నాయకులు రాములు, సాహు శ్రీలత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కట్కం వీరేందర్, కార్యదర్శి కోట మురళీ, మహిళా సంఘం అధ్యక్షురాలు కల్వ సరిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ ఫెస్టివల్

**తాండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని ఆదర్శగనర్ శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్‌లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగ విద్యార్థులకు తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులచే కుటుంబ పెద్దలైన తాతయ్య, నానమ్మలతో పాటు తల్లిదండ్రుల పాదపూజలు చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ మాట్లాడుతూ.. కుటుంబ విలువలు దూరమవుతున్న నేటి తరుణంలో విద్యార్థులకు చక్కటి చదువుతో పాటు కుటుంబం యొక్క విలువలు, తల్లిదండ్రులు, కుటుంబ పెద్దల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసేందకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులను పాటలతో, నృత్యాలతో అలరించారు. అనంతరం వ్యాసరచన, అకాడమిక్ పరీక్షలలో ప్రతిభ కనబరిచన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్ వీరస్వామిలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శివరాంరెడ్డి, సిబ్యాచ్ ఇంచార్జ్ అనన్య, ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇంచార్జిలు సుమేరా, అనిత, విజయ్‌కుమార్, షబ్బీర్, సంజీవ్, జనార్దన్, శివశంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలో 'జల్లికుంట'

**నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు**

**హత్నూర, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** చట్టాలు కొందరికి చుట్టాలవుతు న్నాయి.. నిబంధనలు అమలుపరచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుండటంతో ఇరిగేషన్ చట్టాలు అభాసుపాలవుతున్నాయని హత్నూర మండలం చింతల్‌చెరువు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామం పరిధిలోని జల్లికుంటలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటంతో కుంట ఉనికికే ప్రమాదం ఏర్పడిందని వారు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న రైతులపై ప్రతాపాన్ని చూపే అధికారులు బడాబాబులపట్ల స్పందించకపోవటం అనుమానాలు కలిగిస్తుందన్నారు. కుంటలో నీరు నిలవకుండా ప్రహరీ నిర్మించారని ఆరోపించారు. జల్లికుంట లో అనుమతిలేని నిర్మాణాలతోపాటు రోడ్డును ఏర్పాటు చేశారని బహారం గంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా, అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నా రని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై తహశీల్దార్ పర్వీన్‌షేక్ మాట్లాడుతూ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారు లతో సంయుక్త విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలను రక్షించాలి

**జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు**

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా రక్షించాలని జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు తెలి పారు. సోమవారం చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు లను పరిశీలించారు. గతంలో లబ్దిదారులకు పట్టాలను అందించినప్పటికీ వాటిని వినియోగిస్తున్నారా లేదా పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ భూమిలో ప్రజల సౌకర్యార్థం వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు ఎన్ని ఎకరాల్లో ఉందో వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. అనంతరం సురారం శివారులోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ మన్నన్ తదితరులు ఉన్నారు.

## నేడు సేవాలాల్ జయంతి వేడుకలు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) సేవాలాల్ జయంతి ఉత్సవవేడుకలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు మోహన్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ మండల సేవాలాల్ జయంతి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవ వేడుకలకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మాజీ ఎమ్మెల్సి రాములునాయక్ పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

## తాళం విరగ్గొట్టి ఇంట్లో చోరీ

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ అయిన సంఘటన శంకర్‌పల్లి మండలం బ్లూ ఉడ్స్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ నెల 22న బ్లూ ఉడ్స్ కాలనీ చెందిన సునీల్‌కుమార్ తన కుటుంబంతో కలిసి తన ఇంటికి తాళం వేసి మొయినాబాద్ వెళ్లగా గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం విరగ్గొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బంగారం, రూ.30 వేల నగదును దొంగిలించారు. ఈ నెల 25 రాత్రి సమయంలో వచ్చి చూసుకున్న ఇంటి యజమాని సునీల్ కుమార్ జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్‌పల్లి ఇన్‌స్పెక్టర్ వినాయక్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా షబ్ ఏ బరాత్



ప్రసంగిస్తున్న మత గురువు

**ఆమనగల్లు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని పలు మసీదుల్లో ముస్లీం సోదరులు ఆదివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. షబ్ ఏ బరాత్ పురస్కరించుకుని మసీదులకు చేరుకుని ప్రార్థనలు చేశారు. మత గురువులు అల్లా, మహ్మద్ ప్రవక్త సూక్తులు పఠించారు. షబ్ ఏ బరాత్ సంధర్భంగా మసీదులలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## భక్తి శ్రద్ధలతో షబ్ ఎ బరాత్ వేడుకలు



నమాజు చేస్తున్న ముస్లిం సోదరులు

**కడ్తాల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో షబ్ ఎ బరాత్ పర్వదిన వేడుకలను ఆదివారం రాత్రి ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మసీదు ఖుబా, మసీద్ అర్షద్‌లలో ఇమామ్‌లు జహిరుద్దీన్, మహ్మద్ తాజిబ్‌ల ఆధ్వర్యంలో నమాజ్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాత్రంతా జాగరణ చేసి ఖురాన్ పఠనం గావించారు. ప్రపంచంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు అభివృద్ధి చెందాలని అల్లాహ్‌ని ప్రార్థించారు. షబ్ ఎ బరాత్ సందర్భంగా మసీద్ కమిటిల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, అహ్మద్ జాని, ఉపాధ్యక్షుడు జావిద్, మండల కో ఆప్షన్ సభ్యులు జహంగీర్‌బాబా, అశ్రఫ్, అబ్దుల్ వహాబ్, ఆసిఫ్ అలీ, ఇర్షాద్, షకీల్, అనీస్, మహబూబ్‌అలీ, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గానుగుమర్ల తండాలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా 1,25,000 విరాళం అందించగా ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తి మేఘమురళి రూ. 1,100,116లు, ఉపసర్పంచ్ పాండునాయక్ రూ. 51000 విరాళం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆలయ పూజారికి సూచించారు. కార్యక్రమంలో రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ సేవ్యనాయక్, నాయకులు పాండు, హరి, లక్ష్మణ్‌రాజు, రాజేష్, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని : సిపిఐ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.రైతులు పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డికి మెమోరాండం అందజేశారు.అనంతరం జిల్లా కార్యదర్శి విజయలక్ష్మీ పండిత్ మాట్లాడుతూ...ఢిల్లీలో రైతులు చేస్తున్న న్యాయబద్ధమైన ధర్నా,నిరసనలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అణిచివేస్తూ ,రైతులపై టీయర్ గ్యాస్,తుపాకులతో జలియన్వాలా బాగ్ని తలపిస్తుంది.ఒక రైతు మరణించడం కూడా జరిగింది.రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూంటే ఇంత నిర్దాక్షిణ్యంగా వారిని అణిచివేయడం ఏంటని ఆమె ప్రశ్నించింది.వెంటనే బిజెపి ప్రభుత్వం ,కార్మిక,రైతు ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రంలో ధరని భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి,బషీర్ అహ్మద్,పీర్ మొహమ్మద్, వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నరేష్,సిపిఐ నాయకులు అనంతయ్య,నర్సింలు,అబ్దుల్లా ,చంద్రయ్య,రాజు,శ్యామ్,జగదాంబ ,పుష్ప ,విమలమ్మ,తదితరులు పాల్గొన్నారు.





కలెక్టరేట్ దగ్గర నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు





విద్యార్థులను సన్మానిస్తున్న లిటిల్‌స్కాలర్స్ టెక్నో స్కూల్ యాజమాన్యం

## రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థికి ద్వితీయ స్థానం

**ఆమనగల్లు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** అబాకస్, వేదిక్ మ్యాథ్స్ రాష్ట్రస్థాయి పోటీలో మ్యాక ఐశ్వర్యరెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచింది. పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని మ్యాక ఐశ్వర్యరెడ్డి మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆదివారం హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలలో 170 పాఠశాలలకు చెందిన దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొనగా మ్యాక ఐశ్వర్యరెడ్డి ప్రతిభ చాటి ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థి ప్రతిభను కొనియాడుతూ సోమవారం లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్ యాజమాన్యం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్మన్ చుక్కా అల్లాజీగౌడ్, అకాడమిక్ అడ్వయిజర్ జిల్లెల సుదర్శన్‌రెడ్డి, చుక్కా సావిత్రి అల్లాజీగౌడ్, జిల్లెల సుజాతసుదర్శన్‌రెడ్డిలు మ్యాక ఐశ్వర్యరెడ్డిని శాలువాతో సత్కరించారు. దీంతోపాటు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న రెండవ తరగతి విద్యార్థిని ఈ. లక్ష్మిప్రియను కూడా ఈసందర్భంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం శ్వేత, హైమావతి, స్వాతి, శ్రీజన్య, రాధిక, గీత, మమత, చలం, యాదయ్య, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, తేజ, నందిని, లక్ష్మీ, మధుశ్రీ, నాగమణి, రాధిక, శివలింగం, వరలక్ష్మి, ఝాన్సి, అలేఖ్య తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీభవాని రామలింగేశ్వరస్వామి వార్షిక మహోత్సవం

**-కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం**



కళ్యాణాన్ని జరిపిస్తున్న శ్రీలతశ్రీనివాస్, పాపిశెట్టి కళ్యాణిరాము దంపతులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద గల శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్స వ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు శివపార్వతుల కళ్యాణం, స్వామివార్ల ఊరేగింపుతో ఆధ్యాత్మిక వాతావరణంతో భక్తులు భక్తితన్మయత్వంలో మునిగితేలారు. ఉత్సవాలకు శివస్వాములుతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చారు. ఆలయ నిర్మాణకర్త, గురుస్వామి రేగంటి శ్రీనివాసులు( సహార శ్రీనివాస్) ఆధ్వర్యంలో వార్షిక మహోత్స వం నిర్వహించారు. అయ్యప్పకొండ సమీపంలో గతేడాది నిర్మించిన శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ప్రథమ వార్షిక మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పూజారులు మల్లిఖార్జున్, రాకేశ్, శివలింగంల వేదమంత్రోచ్ఛరణల మధ్య తెల్లవారుజామున మహాగణపతిపూజ, శ్రీగణపతి హోమం ప్రత్యేక పూజలతో వార్షిక పూజలు ప్రారంభమయ్యాయి. అనంతరం వివిధ కార్యక్రమాలతో రాత్రి భజనలు, కీర్తనలతో వార్షిక పూజలు ఘనంగా ముగిశాయి. ఉత్స వాలల్లో భాగంగా అభిషేకాలు, స్వామివార్ల పల్లకి సేవలు, కళ్యాణ మహోత్స వం నిర్వహించారు. భజనలు, కీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు. శివనామస్మరణతో వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రముఖ సంఘసేవకులు పాపిశెట్టి కళ్యాణి రాము, రేగట్టి శ్రీలతశ్రీనివాస్ దంపతులు శివపార్వతుల కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు శివస్వాములతో పాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. శివపార్వతుల కళ్యాణం ఆధ్యాత్మికంగా సంప్రదాయబద్ధంగా కన్నుల పండువగా జరిగింది. మహిళలు, పురుషులు, వృద్దులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆకుతోట రాధిక శ్రీనివాసులు, రేగట్టి మురళి, నాగుల పల్లి జయమ్మ, నాగులపల్లి శ్రీకాంత్, నాగులపల్లి నాగరాజు, శివస్వాములు బిట్టి సాయిలు, లింగంపల్లి అశోక్, నాగిళ్ళ శ్రీనివాస్, జెజ్జాయిల అంజి, వెంకట్, నాగిళ్ళ అమర్, మహేశ్, దేవరాజు, ప్రసాద్, గణేశ్, కోట్ల వెంకటేశ్, జెజ్జాయిల నవీన్, కర్నాటి సురేష్ తదితరులు ఉన్నారు.

## తొమ్మిది రేకులలో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**కేశంపేట, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో సిసి రోడ్లను నిర్మించేందుకు సోమవారం భూమి పూజ కార్యక్రమాని న్ని నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మజూరైన 5లక్షల రూపాయలు ఈ సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి భీమయ్య గుత్తి చెంద్రయ్య పుల్లారెడ్డి లాలమోని చంద్రయ్య ముదిరాజ్ నర్సింలు శేఖర్ లింగం రమేష్ రవి తిరుపతిరెడ్డి కాజా నిరంజన్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటీసీ



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

**పెద్దేముల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** పెద్దేముల్ మండల పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీరోడ్డు పనులను జడ్పి టీసీ దారాసింగ్, కాంగ్రెస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షులు నారాయణ్‌రెడ్డితో కలిసి ప్రారం భించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్‌పార్టీ గ్రామాల అభివృద్దిలో ముందు ఉంటుందని జనగాం గ్రామానికి 15లక్షల గ్రామీణా ఉపాధిహామీ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.ఇంకా ఎన్నో నిధులను ఎమ్మెల్యే సహకారంతో జనగాం గ్రామానికి ఇప్పించి గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడి వెంకటేశం,కార్యదర్శి మల్లీకార్జున్,పెంటప్ప,మాజీ సర్పంచ్ నర్సిములు,ఉపసర్పంచ్ శివకుమార్, మల్లప్ప,లక్ష్మప్ప, వెంకటేషం,శ్యామల్,గోరెప్ప తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామంలో జరిగిన అంబభవాని పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ పెంటయ్య,భక్తులు,తదితరులు

## ఘనంగా అంబభవాని,సేవాలాల్ మహరాజ్‌ల ఉత్సవాలు

**పూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో సోమవారం అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల మందిరాల 8వ వార్షికోత్స వంలో భాగంగా ఆదివారం ఉదయం సేవాలాల్ మహరాజ్ మందిరంలో వేధపండితుల మధ్య యజ్ఞాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం నిర్వహించిన ఊరేగింపులో సంతు సేవాలాల్ మహరాజ్ పల్లకి సేవలో భక్తులు తండోపతండాలుగా పాల్గొని బంజారా పాటలతోపాటు నృత్యాలు చేస్తూ గ్రామంలో వీధివీధిన అంబభవాని,సేవాలాల్ మహరాజ్‌లకు స్వాగతం పలికారు. ఈ సందర్బంగా మాజీసర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అంబభవానిమాతా, సేవాలాల్ మహరాజ్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాము,సేవాలాల్ మహరాజ్ కమిటీ సభ్యులు గోపాల్,బాలు,రాంజీ,రాజా,వినోద్‌కుమార్,సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా జరిగిన బీరప్ప స్వామి కళ్యాణం



పూడూరు మండలం,కడ్మూరు గ్రామంలో బీరప్ప స్వామి కళ్యాణం జరుగుతున్న దృశ్యం

**పూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ బీరప్పస్వామి కళ్యాణం కనుల పండువగా జరిగింది. మూడు రోజులపాటు జరుగుతున్న బీరప్ప దేవాలయ ఉత్స వాల సందర్భంగా చివరిరోజు బీరప్పస్వామివారికి గ్రామంలోని మహిళలు మధ్యాహ్నం పలు రకాల పిండివంటలు తయారుచేసి నైవేధ్యం సమర్పించేందుకు ఒగ్గు కళాకారులు (బీర్లవారు)డోలు వాయిధ్యాల మధ్య వీధివీధిలో కలియ తిరుగుతూ బోనాలతో గ్రామం నుండి దేవాలయం వరకు భారులు తీరారు.ఈ సందర్బంగా జరిగిన కార్యక్ర మంలో పోతురాజుల విన్యాసాలు,శివ సత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి.అనంతరం ఒగ్గు కళాకారులు (బీర్లవారు) శ్రీ బీరప్పస్వామివారి జీవత చరిత్రను కళారూపాలు (ఒగ్గుకథల) ద్వారా తెలియజేస్తూ,భాజా భజంత్రీలు, డోలు వాయిధ్యాల మధ్య స్వామివారి కళ్యాణం చూడముచ్చటగా నిర్వహించారు. ఈ సందర్బంగా చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.దీంతో గ్రామం అంతా శ్రీ బీరప్ప స్వామివారి నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పూజారులు తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## నాగర్ కర్నూల్ ఎంపి టికెట్ మల్లురవికే ఇవ్వాలి

**తలకొండపల్లి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జోగు రమేష్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జోరు రమేష్

**తలకొండపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి డాక్టర్ మల్లురవికి టికెట్ కేయించాలని తలకొండపల్లి ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు జోరు రమేష్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ మల్లురవి నాగర్‌కర్నూల్ పరిధిలోని అన్ని తాలుకాలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సుపరిచితుడు అని పిలిస్తే పలికే మల్లురవిగా పేరు సంపాదించిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్టు ఇస్తే గెలుపు సునాయాసయమని ఆయన అన్నారు. గతంలో రెండుసార్లు ఎంపిగా చేసిన అనుభవంతో ఎంతోమంది క్యాడర్ను సంపాదించుకున్నాడని కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా పనిచేస్తున్న మల్లురవిని పార్టీ అధిష్టానం గుర్తించి మల్లురవికి టికెట్ కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

డాక్టర్ మల్లురవి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అవిశ్రాంతంగా గన కొన్ని సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని కృషి చేస్తున్నాడని అధిష్టానం తప్పని సరిగా గుర్తించి నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్‌ను మల్లురవికే ఇవ్వాలన్నారు. ఎంతో మంది నాయకులు కాంగ్రెస్ పార్టీని స్వలాభం విడిపోయారని ఆపత్కాల సమయంలో సైతం పార్టీకోసం కృషి చేసిన చరిత్ర మల్లురవికి ఉందని చెప్పుకొచ్చారు.కాగ్రెస్ తాలుకా నాయకులు అనిల్ రాజేష్‌లు ఉన్నారు.

## సంగమేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం



**బషీరాబాద్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** నవాంద్గిశ్రీ సంగమేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని తాండూర్ మాజీ ఎమ్మెల్యే నారాయణ మహారాజ్ కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. శివస్వాముల దీక్షలో భాగంగా నవాంద్గి గ్రామంలో శివపార్వతుల పల్లకిసేవ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని యువనాయకులు రోహిత్ మహరాజ్ బషీరాబాద్ ఎంపిటిసి రేఖ పవన్‌తాకూర్ చేతుల మీదుగా పండితులు శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం శివమాలధారణలో ఉన్న శివస్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల శివ స్వాములు ప్రజలు నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సంగమేశ్వర ఆలయంలో శివలింగాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన అనీల్‌కుమార్



స్పీకర్ ప్రసాద్‌కుమార్ కలిసిన రాజసభ సభ్యులు అనీల్‌కుమార్, రాజసభ సభ్యుడు అనీల్‌కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకుల



**నవాబుపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను రాజ్యసభ సభ్యుడు అనీల్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు వేరువేరుగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిటెంట్ కొండల్ యాదవ్ సాయికృష్ణ తదితరులు ఉన్నారు. ఈ సందర్బంగా మండల అభివృద్ధికి పూర్తిసహకారం అందించాలని వారిని కోరారు.

## అక్రమనకు గురైన కుంటపై తహసీల్దారుకు వినతి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 26,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో గల కుంట అక్రమనకు గురవుతుందని గ్రామస్తులు తహసీల్దారు జగదీశ్వర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గల రామోజికుంట సర్వే నెంబర్ 66లో ఉంది. ఈ కుంట ఆయకట్టులో పది మంది రైతులు 30ఎకరాల భూమి సాగు చేస్తు జీవనం సాగిస్తున్నారు. ఈ కుంటను సింతకింది కిష్టయ్య ఆక్రమిస్తున్నాడని వారు పెర్కొన్నారు. కుంటను అక్రమించకుండ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, యాదయ్య, హన్మంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 26,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలానికి చెందిన కారటే విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని రావిర్యాల, ఫీర్జాపూర్, కాస్లాబాద్‌కు చెందిన 21మంది విద్యార్థులు కొందుర్గు మండలంలో నిర్వహించిన కరాటే పోటిల్లో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాగ్యలక్ష్మీ, శివాజి, రాంభూపాల్, మాస్టర్ రాజులు శాలువాలతో సన్మానం చేసి అభినందించారు.

## ఆత్మరక్షణకోసం యువతకు కరాటే అవసరం

**పూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ఆత్మరక్షణకోసం యువతకు కరాటే ఎంతగానో ఉపయోడపడుతుందని ట్రెడిషనల్ కరాటే అసోసియేషన్ జె శ్రీనివాస్ అన్నారు.వరల్డ్ నఖయామ కరాటే అసోసియేషన్ అద్వర్యంలో రెండవ ఇంటర్‌నేషనల్ అద్వర్యంలో జరిగిన టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మెమెంటోలు,బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడంవల్ల శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ అమర్‌సింగ్, మాస్టర్లు, జనార్ధన్,ఎండి రహీం,సుభాన్,ఐజెఎస్‌కెఐ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, భారత్‌వర్మ,ఫౌండర్ డి స్టైల్‌చీఫ్ బ్రహ్మం, అనంతరాములు,నర్సింలు, విష్ణు,యూత్ ప్రెసిడెంట్ యు అశోక్,ప్రధానోపాధ్యాయులు కె వెంకటేష్,సుమంత్,ప్రకాష్,అనీల్,బుచ్చయ్య,వంశీకృష్ణ,కిష్టయ్య,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటిలో గెలిపోందిన కొత్తపల్లి పాఠశాల విద్యార్థులు



గెలిపోందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం నాడు ఉన్నత పాఠశాలలో శిక్షణ పౌండేషన్‌నిర్వహించిన క్విజ్ పోటిలో పాఠశాల విద్యార్థులు గెలిపోందారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులుస్రవంతి, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, వెంకటేశం, అఖిల, మౌనిక, నరేష్, సీఆర్పీ నర్సిములు, శిక్షణ పౌండేషన్ సిబ్బంది రాజు, తుల్జప్ప, భీమేష్, అశోక్‌తదితరులు పాల్గోన్నారు,

## బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి వెళ్లండి



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌ల సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌పల్లి

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన వారు పార్టీ మారాలనుకుంటే ఆ పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీపై గెలిచిన కౌన్సిలర్లు పార్టీకి కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలని అన్నారు. అలాగే వైస్ చైర్మన్‌గా బిఆర్ఎస్ హయాంలో ఉన్న బి వెంకట్రామ్‌రెడ్డి కూడా వైస్ చైర్మన్, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, పార్సి రాధా బాలకృష్ణ, లక్ష్మమ్మ, రాంరెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, చంద్రమౌళి, సిహెచ్ అశోక్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో సిసిరోడ్డుపనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

## మహిళల ఆశీస్సులతోనే ప్రగతి బాటలో ముందుకు సాగుతాం : ఎమ్మెల్యే

**నందిగామ,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నందిగామ మండలంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమిపూజ చేశారు. పూజా కార్యక్రమానికి ముందుగా ఎంపిపి ఎం ప్రియాంక వైస్ఎంపిపి మంజులతో పూజలు చేయించి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని ప్రతి అభివృద్ధి సంక్షేమ పనుల శంకుస్థాపన ప్రారంభ శుకార్యాలలో మహిళలే ముందుండి నడపడం మా ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అనంతరం మహిళలకు కళ్యాణలక్ష్మి షాదీముబార్ చెక్కులను మహిళా ప్రజాప్రతి నిధుల చేతులమీదుగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం శివశంకర్‌గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ముకృష్ణ దేపల్లె బాల్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు లింగం కుందారం వెంకటరెడ్డి పసుల బుచ్చయ్య జంగయ్య గౌడ్ జిల్లెల్ల మనోజ్‌రెడ్డి చిందం నరసింహులు అన్వర్‌పాష పాతలావత్ శ్రీను నాయక్ రూప్‌సింగ్ తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లప్పగుట్టపై 1లక్షా 37వేలు పలికిన వేలంపాట

**తలకొండపల్లి,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని చెన్నారం గ్రామపంచాయతీ సమీపంలో ఎత్తైన కొడలపై వెలసిన శ్రీమల్లప్ప గుట్ట మల్లికార్జు స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో 1లక్షా 37వేల రూపాయలు పలికినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కుమ్మరి యాదగిరి అనే వ్యాపారి కొబ్బరియాల వేలాని 80వేలకు, కడ్తాల్ నాగరాజు లడ్డు పులిహోరను 41 వేలకు, కూల్‌డ్రింక్స్ వాటర్ ప్యాకెట్లను ఎన్ రమేష్ అనే వ్యక్తి 5 వేలకు, మంగలి మల్లయ్య అనే వ్యక్తి కళ్యాణ కట్టను 11 వేలకు, పాటపాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి యుగంధర్ రెడ్డి శేఖర్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రామాంజనే యులు మల్యానాయక్ రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం -రూ.41.38కోట్లతో మున్సిపల్ బడ్జెట్-మున్సిపల్ చైర్మేన్



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మెన్

**కొడంగల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

కొడంగల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తు ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చాదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.కొడంగల్ పురపాలక సంఘం 2024-25 ఆర్దిక సంవత్సరానికి సంభందించిన బడ్జెట్ సమావేశం సోమవారం మున్సి పల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి అద్యక్షతన జరిగింది.ఆర్దిక సంవత్సరంలో మొత్తం రూ.41.3 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు.ఇందులో ఖర్చులు రూ.41.32 కోట్లు పోను మిగులు బడ్జెట్ రూ. 6లక్షలని పేర్కొన్నారు.సమావేశంలో మున్సిపల్ వైస్‌చేర్మేన్ ఉషా రాణీ, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,ఏఈ రాకేశ్‌రెడ్డి, కౌన్సిలర్‌లు,కోఅప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



శ్రీశైలంకు పాదయాత్రగా తరలుతున్న పాతకొడంగల్ శివస్వాములు

## శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా తరలిన శివస్వాములు

**కొడంగల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ గ్రామంలో సోమవారం శివస్వాములు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా తరలివెళ్ళారు.అంతకుముందు గ్రామంలోని శివాలయంలో శివలింగానికి పంచామృతాభిషేకం,అలంకరణ, శివాష్టోత్తర శతనామావళి,దూప దీప నైవేద్యాలను సమర్పిస్తు మంగళహ రతులు అందిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గురుస్వాముల అద్వర్యంలో శివస్వాములకు ఇరుముడి కట్టి ఆశీర్వాదాలు అందజేశారు.దారిపొడవునా గ్రామంలోని మహిళలు శివస్వాముల ముందు నిండు కదువలతో నీళ్ళను చల్లుతూ ఆశీర్వదించారు.

## మున్సిపల్ యూత్‌కాంగ్రెస్ కార్యవర్గం నియామకం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని సోమవారం నియమించారు. మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ రఫీయుద్దిన్, బర్ల సుభాష్, ప్రధానకార్యదర్శిగా సయ్యిద్ యాహియ (అప్పు) నియమించారు. ఈమేరకు యూత్ కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శశాంత్‌గౌడ్ చేతుల మీదుగా వారికి నియామకపు పత్రాలను అందజేశారు. మున్సిపల్‌లో యూత్ కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అధ్యక్షులు సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా నియమితులైన నాయకులను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల



యూత్ కాంగ్రెస్ నాయకులకు నియామకపత్రాలను అందజేస్తున్న సుశాంత్‌గౌడ్

రాధాకృష్ణ, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, నాయకులు గణేశ్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన, నచ్చిన ప్రభుత్వం మనది

### గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా
### చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రజలు మెచ్చిన నచ్చిన ప్రభుత్వ మనదని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అంజేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. నందిగామ మండల కేంద్రంలో అర్హులైన వారికి 26 మంది మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీముబార్ చెక్కులను అందజేవారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి ఆలోచనలు ఆశయాలతో అసెంబ్లీలో అడుగు పెట్టానని ఈ ప్రాంత బిడ్డగా మీ అందరి కలలు నిజం చేసేందుకుపోరాడు తామన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని అన్నారు.ఆర్థిక మాద్యాన్ని దెబ్బతీయడమే కాకుండా అధికా ధరలను పెంచుతూ అరగోసం పెట్టిందని ఆరోపించారు. చేవేళ్లలో నిర్వహించే బహిరంగ సభలో మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆరు గ్యారెంటీలే కాకుండా అన్ని పథకాలను విడతలవారీగా అమలు చేయడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మహిళా రంగానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యమ్రంలో ఎంపిపి ప్రియాంక వైస్ ఎంపిపి మంజుల తహసీల్దార్ రాజేశ్వర్ మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్



మహిళా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎంటిసిటిలు చంద్రపాల్‌రెడ్డి కొమ్ముకృష్ణ దేపల్లె కుమారస్వామి గౌడ్, నందిగామ పిఎసిఎస్ చైర్మన్ రాజగోపల చేగూరు చైర్మన్ అశోక్ మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లెల్ల రాంరెడ్డి, మేకగూడ తాజా మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగానర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జిల్లెల్ల బాల్‌రెడ్డి ఆర్అండ్‌బి ఏఈ హేమంత్ కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య బుగ్గ శ్రవణ్ పాండు బొమ్మగల నర్సింలు తుమ్మల నరసింహులు యాదవ్ ఎర్రగారి రమేష్ సతీష్ గంగిశెట్టి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రిగా విరాజిల్లుతున్న వెల్జాల్లోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

### దాతల సాయంతో దేవాలయం పూర్తి
### ఈ నెల 5 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు స్వరం సిద్ధం

**తలకొండపల్లి,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో వెలసిన శ్రీవేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం చేశారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వెల సిన పురాతన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అభివృది కి నోచుకోక పోయింది. దీంతో గ్రామంలో పెద్దలందరు సమైక్యంగా పార్టీలకతీతంగా ఉండి గ్రామంలో ఉన్న దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టేందుకు పూనుకున్నారు. వెల్జాల్ గ్రామంలో గల దేవాలయాన్ని వేదాద్రిగా నామకరణం చేసి యాదాద్రిని తలపించే విధంగా పెద్దఎత్తున గుట్టపైన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఇక్కడి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గ్రామ నివాసిగా ఉన్న తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచిగా ఉన్న సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపిటిసిలు శ్రీనివాసమూర్తి అంబాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవీ ఆలయ అనువంశిక ప్రధాన దర్మకర్త గూడా యాదగిరి నరసింహ శర్మ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిధులు సమకూర్చి దేవాలయం పునర్నిర్మాణం చేపట్టారు. అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో 17లక్షలు రూపాయలు, ఎంపి పోతుగంటి రాములు 5 లక్షలు, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో 5లక్షలు, స్తానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్‌యాదవ్ సర్పంచ్ నిధుల నుంచి 9 లక్షలు చొప్పున, కేవల 15లక్షల రూపాయలుమాత్రమే ప్రభుత్వ నిధులు ఇతర దా తల నుంచి సహకారాలు , విరాళాలు ప్రతి సంవత్సరం 30 నుంచి 40



లక్షల చొప్పున సేకరించారు. మొత్త సుమారు 4 కోట్ల రూపాయల పై చిలుకు నిధులతో దేవాలయాన్ని పూర్తి చేసినట్లు తెలిసింది. పాడుబడి గుట్టపైనున్న దేవాలయానికి ఎంతో సుందరీకరణతో మొదటగా చిన్నగుడి మాత్రమే ఉన్న దేవాల



యాన్నిదాతల సహాయంతో గర్భగుడి పూర్తి చేశారు. చూట్టూ కాంపౌండ్ వాల్, వంటగది పూజారుల గదిని నిర్మించారు. రాకపోకల భక్తులకు రహదారితో ముఖ ద్వారం దేవాలయంలో శికరము, పెద్ద హాలు తదితర నిర్మాణా లు పూర్తి చేశారు.

### మార్చి 5 నుంచి 7వరకు బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి మండలంలోని వెల్జాల్‌లో గల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి నెల 5 నుంచి 7 వరకు జరగనున్నాయి. మార్చి 5న శ్రీలక్ష్మీనరసింహస్వామి మహాభిషేకం, లక్ష పుష్పార్చన అగ్ని ప్రతిష్ట గణపతి హోమం, మూల మంత్ర హోమం, సాయంత్రం మంగళహారతి రాత్రి శృతిలయ కల్చర్ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం 6న గణపతి పూజ మహోసుదర్శన హోమం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం తీర్థ ప్రసాదం వితరణ వేద పండి



తులచే ప్రవచనములు రాత్రి అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం భజన పోటీలు, 7న గణపతి పూజ, ప్రార్థ పూర్ణాహుతి లక్షపుష్పార్చన సమితి ఆలయ బలి, చక్ర తీర్థం ఉదయం 10.30 గంటలకు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమ హోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్‌స్టేషన్ పథకం ప్రారంభం

### పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలోని మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం ప్రారంభమైంది. సోమవారం మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలో ఉన్న మేడ్చల్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమం ఆరంభమైంది. దీనిలో భాగంగ ఈ పథకం కింద పలు ప్రాంతాల్లో సుమారు 41వేలకోట్లతో 554రైల్లే స్టేషన్ల పునరాభివృద్ధి, 1500రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాసులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని పర్చువల్‌గా ప్రారంభించటం జరిగింది. దీనిలో భాగంగనే మేడ్చల్‌లోనూ రైల్వేస్టేషన్ ప్రాంగణంలోనూ ప్రారంభించారు. మేడ్చల్ నగరంలోని రైల్వేస్టేషన్‌ను చారిత్రాతకమైన రైల్వే ఆదునీకరణలో ప్రధానమంత్రి అంకితం చేయటం దీనిలో పాటు పంచుకోవటం సంతోషంగ ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రదాని నరేంద్రమోదీకి ఈ సందర్భంగ ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహ్మారెడ్డి,మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రైల్వే అధికారి కోటేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ రమేశ్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు కె.మహేశ్, చాపరాజు, ఉమా నాగరాజు, దేవా, గుండ్లపోచంపల్లి కౌన్సిలర్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బిపిటి రాజులు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత గౌడెల్లిలో ఆర్‌యుబి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శైలజ, మాజీ సర్పంచులు సురేందర్‌ముదిరాజ్, జగన్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు

## అక్రమంగా కలపను తరలిస్తున్న లారీ పట్టివేత

**కొడంగల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



అక్రమంగా తరలిస్తున్న కలప లారీ

వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తు నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలపను తరలిస్తున్న లారీతో పాటు ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్సై భరత్‌రెడ్డి కథనం మేరకు..సోమవారం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో కలపను తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌లను పట్టుకొని విచారించగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలపను తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.వాల్టా చట్టాన్ని అతిక్రమించడంతో అక్రమంగా కలపను తరలిస్తున్న లారీ,ట్రాక్టర్‌లపై కేసు నమోదు చేసి అటవీశాఖ అధికారులకు కలపను తరలిస్తున్న లారీ,ట్రాక్టర్‌లను అప్పగించడం జరిగిందన్నారు.

## నేడే బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

### - ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజి మంత్రి కెటిఆర్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: నేడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజి చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి తెలిపారు. మన్నెగూడలోని వేద కాన్వెన్షన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు హాజరుకానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు, మాజి, తాజా ప్రజాత్రినిధులు, పార్టీలో వివిధ సంఘాల భాద్యులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యాక్రమంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ఎంపి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఏవిదంగా కృషి చేయాలని దిశానిర్దేం చేయనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం

### - ఇపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిలా ఉన్నాయని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆకుల మమత ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలప్రభుత్వం, ప్రతి ఒక్క నిరుపేదకు కాంగ్రెస్ పార్టీ అందచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. నేటి నుండి నిరుపేదలకు రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమయ్యిందని తెలిపారు. ఇప్పటికే అమలు చేసిన మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, నిరుపేదలకు ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించే ఆరోగ్య శ్రీపథకం రూ.10లక్షలకు పెంచి అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. అదేవిదంగా ఆర్హులైన పేదలందరికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలన్ని అమలు అవుతాయని అన్నారు.



రైతుసేవాసహకార సంఘాన్ని సందర్శించిన నెదర్లాండ్ బ్యాంకర్స్ బృందం,పాల్గొన్న సొసైటీ చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి,వైస్‌చైర్మన్,డైరక్టర్లు

## శామీర్‌పేట సొసైటీని, పోతారం గ్రామాన్ని సందర్శించిన నెదర్లాండ్ బ్యాంకర్స్ బృందం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘాన్ని, అదే విధంగ పోతారం గ్రామాన్ని నెదర్లాండ్ బ్యాంకర్స్ బృందం సందర్శించింది. సోమవారం శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంను వారు ముందుగా సందర్శించారు. పాలకవర్గం పనితీరు రైతులకు రుణాలు పలు విషయాలపై సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిని వారు అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత పోతారం గ్రామాన్ని నెదర్లాండ్ బ్యాంకర్స్ బృందం సందర్శించింది. అయితే శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో రైతుల ఎదుగుదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలనమైన నిర్ణయం తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ వారికి అండగా నిలిచేందుకు నెదర్లాండ్ దేశానికి చెందిన రోబో బ్యాంక్ వల్ల ప్రతి రాష్ట్రంలో రైతులు రుణాలు పొందే దిశగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) వారి ఆధ్వర్యంలో రైతులకు ఎవరికి ఎలాంటి ఇబ్బందిగా జరగకుండ ప్రతిదీ ఆన్‌లైన్‌లో నమోదు చేయటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. రైతులకు బేయర్ కంపెనీ నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులకు అందించే విధంగ తోడ్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వం రైతుల వద్దకే తీసుకవచ్చిందన్నారు. ప్రతి రైతు మాస్టర్ కార్డు అందుకుని పండించిన పంటను అమ్ముకోవాలన్న ఎరువులు కానీ, విత్తనాలు కొనాలన్నా వారికి మాస్టర్ కార్డు ఏర్పాటు చేసి ప్రతిదీ కూడ హైలీ సెక్యూరిటీ ఉండే విధంగ రైతులకు ఎక్కడ కూడ ఎలాంటి అన్యాయం జరగకుండ చూడటం జరుగుతుందని, రైతు పంటను పండించి అధిక లాభాలను పొందే దిశగ ఎల్లప్పుడు మా సహయ సహకారాలు ఉంటాయని సొసైటీ యాజమాన్యం రైతులకు భరోసా నిస్తూ పంటకు మందు చల్లేందుకు ఎంత ఇబ్బందులు పడుతున్నారో అలాంటి ఇబ్బందులు ఏమి లేకుండ రైతులకు సులభతరంగ ఉండేలా డ్రోన్‌తో మందులు చల్లె విధంగ ఒక యూనిట్‌ను ఏర్పాటు చేశారు. అది కూడ రైతులకు అతితక్కువ ఖర్చు 600రూపాయలకు ఎకరానికి మందు ఏడు నిమిషాల్లో పూర్తి చేసుకుంటుందని వివరించారు. అలాగే పండించిన పంటను రైతులు అదికంగ దిగుబడి చేసుకునేలా ప్రతి దినం రైతులకు అండగ నిలుస్తుందని వారికి డిసిఎంఎస్ వైస్ చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలియజేశారు. పోతారం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో పంట సాగు డ్రోన్ పద్దతి ద్వార మందు చల్లే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, ఈ సంఘ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, టిఎస్‌కోఆబ్ ఆఫీసర్ షరీఫ్, సంఘం డైరక్టర్లు,సిఇఒ, రైస్ ప్రాజెక్టు ప్రతినిధులు, ఎం-స్వస్త్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్,బాబా జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**యాచారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త :** యాచారం మండలంలో అంబేద్కర్,జగ్జీవన్ రామ్ భవనానికి స్థలం కేటాయించి నిర్మించాలని కోరుతూ అంబేద్కర్,జగ్జీవన్ రాం భవన నిర్మాణ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ భవనానికి స్థలాన్ని చూడాలని ఎమ్మార్వోకు ఫోన్ ద్వారా తెలియజేశారు.భవన స్థలానికి భవన నిర్మాణ నిధులు మంజూరు కోసం వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్,బాబు జగ్జీవన్ రాం భవన నిర్మాణ సాధన సమితి కన్వీనర్ బోడ క్రిష్ణ,కో కన్వీనర్లు సిద్ధపురం శ్రీకాంత్,జోగు క్రిష్ణ,బండిమిది క్రిష్ణ మాదిగ,కాళ్ల జంగయ్య, చింతుల్ల సాయిలు,జోగు అంజయ్య,యంజాల అంజయ్య, కొండాపురం క్రిష్ణ,కంబాలపల్లి సాయిలు,కందికంటి ఆనంద్,కందూకూరి బాల్ రాజు ,తాండ్ర మహేష్,ముచ్చర్ల వెంకటరమన,యంజాల యాదయ్య,పంది సుధాకర్,కొండాపురం యాదయ్య,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అంచనా బడ్జెట్ రూ.16,47,99,000లు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం సోమవారం జరిగింది. పురపాలక సంఘ కార్యాలయం సమావేశపుహాలులో చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధ్యక్షతన కమీషనర్ సాబేర్‌ఆలీ ఆధ్వర్యంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అంచనా బడ్జెట్ ఆదాయ, వ్యయాలతో పాటు బడ్జెట్ అంశాలపై చర్చించారు. 2024-25 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టగా ఆదాయం రూ.16,88,29,000లు అంచనా వ్యయం రూ.16,47,99,000లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. కేటాయించన బడ్జెట్‌తో మున్సిపల్ ప్రజలకు అవసరమైన చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ పావనియాదవ్ తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, పల్లె అరుణ, ఏఈ నరేశ్‌కుమార్, మేనేజర్ ప్రభాకర్, విద్యుత్ ఏఇ సతీష్‌కుమార్, వర్క్ఇన్‌స్పెక్టర్లు మారుతీ, సన్నీ, సిబ్బంది పాల్గొన్నారు.

